

# గణేష్ నిమజ్జనం విజయవంతానికి
# ప్రజలందరూ సహకరించాలి

- ❑ వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది
- ❑ గణేష్ నిమజ్జనం వేడుకలను శాంతియూతంగా ఆనందంగా జరుపుకోవాలని
- ❑ గణేష్ నిమజ్జనాల సందర్భంగా రాజకీయ ర్యాలీలకు అనుమతి లేదు
- ❑ రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహణ
- ❑ శాంతి భద్రతలు కాపాడడంలో కఠినంగా వ్యవహరిస్తాం
- ❑ ప్రజల్లో అపోహలు కలిగించిన వారిని ఉక్కు పాదంతో అణిచి వేస్తాం
- ❑ స్వేచ్ఛగా మంచి వాతావరణంలో పండుగ జరగాలి
- ❑ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు
- ❑ వేడుకల్లో అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలి
- ❑ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** జంట నగరాల్లో జరిగే గణేష్ నిమజ్జనం ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 17న అంగరంగ వైభవంగా చేపట్టే నిమజ్జన వేడుకలు రాజకీయాలకు అతీతంగా ప్రశాంతవాతావరణంలో జరగాలని అదిశగా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకల సందర్భంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి సూచనల మేరకు ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో అలాగే జంట నగరాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నత అధికారులు జిల్లా స్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జంట నగరాల్లో ఎక్కడ కూడా ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకల్లో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వారమే తెలపాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని అన్నారు.


ఈ నెల 16న నిర్వహించే మీలాదున్ నబి పండుగను ముస్లిం మత పెద్దలు 19 న పండుగ చేసుకునేలా అంగీకరించినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ ఐక్యత కు ప్రతీకగా నిలుస్తుందని, ఎక్కడైనా పండుగ నేపథ్యంలో అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహారిస్తామని స్పష్టం చేసారు. స్వేచ్ఛగా మంచి వాతావరణం లో గణేష్ పండుగ జరగాలని అన్నారు. ప్రజలందరూ సహకరించి పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కు పాదంతో అణిచివేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విది విధానాలపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్ని సెక్టర్లు, సర్కిల్స్, జోనల్స్ లలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశ్యం చేయడం జరిగిందని అన్నారు. బాలాపూర్, ఖైరతాబాద్ లలో గల విగ్రహాలు పెద్దగా ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల నిర్వహణలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని నిమజ్జన వేడుకల్లో 15 వేల మంది, ఇతర జిల్లాల నుండి 3 వేల మంది కేటాయించి పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు ఇంకను 8 వేలమంది పోలీసులను విధులకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల సందర్భంగా ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తిగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా మల్లింపు చర్యులు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది సాగర్ కల్వా.... లేక మురికి కాల్వనా ..?



నవభూమి
తెలంగాణ
అనుబంధం
14 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:11
www.epaper.navabhoomi.in


# కౌశిక్ రెడ్డి మర్యాద నేర్చుకో..

## నీ నోటి దూల వల్ల నేను నోరు తెరిచా

- ❑ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ❑ నీవే నన్ను రెచ్చగొట్టి..తరిమి తరిమి కొడ్తా అన్నావు
- ❑ ఇంటికి వచ్చి కండువా వేసి తీసుకువెళ్తా అంటే అర్థం ఏంటి..?
- ❑ ప్రాంతీయ బేధాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతున్నావు
- ❑ తెలంగాణ నీ అయ్యా జాగీరా..నీవు నెక్కర్లు వేసుకున్నప్పుడే నగరానికి వచ్చా
- ❑ వ్యక్తిగతంగా నేను నా గురుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసు
- ❑ మహిళలను కించపర్చడం నీకు వెన్నతో పెట్టిన విద్య
- ❑ మహిళా రాష్ట్రపతిని సైతం విమర్శించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు
- ❑ నీ మాటలతో రాష్ట్రాన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నావు
- ❑ రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు చేసే మంచి పనులకు సహాయం చేస్తాను



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13, (నవభూమి ప్రతినిధి) :** కౌశిక్ రెడ్డి ముందు నీవు మర్యాద నేర్చుకో..నీ నోటి దూల వల్ల నేను నోరు తెరిచా..లేదంటే నేను మాట్లాడే వాన్ని కాదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు చేసే మంచి పనులకు సలహాలు, సూచనలు చేస్తాం, రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వారిని గౌరవిస్తామన్నారు. కానీ నీలాంటి వాడికి కనీస మర్యాద ఇవ్వమన్నారు. బ్రోకరేజ్ మాటలు మాట్లాడింది నీవు, నేను 10 మందిని బీఆర్ ఎస్ లోకి తీసుకువస్తామని చెప్పింది నీవు కాదా ప్రశ్నించారు. తెలంగాణ నీ అయ్యా జాగీరా ? నీవు నెక్కర్లు వేసుకున్నప్పుడే నగరానికి వచ్చా..నేను ఇక్కడికి వచ్చి 50 ఏళ్లు అయింది. నీవు నా ముందు ఓ బచ్చగాడివి, నేను హైదరాబాద్ వచ్చినప్పుడు చెడ్డీలు కూడా వేసుకోకపోవచ్చని కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు అందరికీ తెలుసని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారన్న సంగతి కూడా తెలుసన్నారు. పార్టీ సీనియర్లను కాదని ఓ జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ ఎమ్మెల్యే మీద దుర్భాశలు ఆడాడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. నీ ఇంటికి వస్తా అంటే అర్థం ఏంటి..? కండువా వేసి తీసుకువెళ్తా అని కామెంట్లు చేశావు. పార్టీలో నీ పదవి ఏంటి, నీకేం బాధ్యత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నీకు పరిపాటిగా మారిందని, మహిళలను కించపర్చడం నీకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. మహిళ రాష్ట్రపతిని సైతం విమర్శించిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. దేశంలోని మహిళలను కించపరిచేలా నీ మాటలు ఉంటాయన్నారు. నీ మాటలతో రాష్ట్రాన్ని, వ్యవస్థలను భ్రష్టు పట్టించావన్నారు. ప్రాంతీయ విబేధాలు తీసుకువచ్చావు. ఆంధ్రావాళ్లు, సెటిలర్స్ అని దూషిస్తున్న విషయం ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రాంతీయ విభేదాలను అదుపు చేశాడు. ప్రస్తుతం ప్రాంతీయ బేధాలను రెచ్చగొడుతుంది నీవే, ప్రజల మధ్యలో చిచ్చు పెడుతున్నావు. నేను మాట్లాడిన భాష

## పవనపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నర్సాపూర్ నవభూమి:** మండల కేంద్రమైన కౌల్చారంలో పవనపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలి సభ్యులు కుమ్మరి శేఖర్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ పవనపుత్ర గణేష్ మంటపం ఏర్పాటు చేసిన నాటి నుండి ప్రతి ఏటా ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, యథావిధిగా యీయేడు వినాయక చవితి సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా విగ్రహ దాత వడ్డే రాజు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా గత నాలుగు పర్యాయాలుగా క్రమం తప్పకుండా మొక్కుబడిగా తమకు వినాయక విగ్రహం దానం చేస్తున్న వడ్డే రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు రమణ బోయిన సిద్ధిరాములు, వడ్డే రాజు, కుమ్మరి రాజు, కుమ్మరి శేఖర్, కుమ్మరి ప్రవీణ్, దొంకెన అనిల్, దొంకెన నరసింహులు ,గొల్ల దుర్గాప్రసాద్ ,ఎండుగులా కిషోర్, కుమ్మరి నాగరాజు, ప్రసాద్, సురేష్ ,అంకం ఎల్లేష్, జట్టబోయిన నాగరాజు ,వై శ్రీశైలం, బోరంపేట్ బాలకృష్ణ, నెలవారి రాజు ,వడ్డే కుమారు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలి: వైభవంగా వినాయకునికి పూజలు



**నర్సాపూర్ నవభూమి:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కౌల్చారంలో శుక్రవారం నాడు గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పాల్వంచ రేణుక రామా గౌడ్ దంపతులు కుమారుడు పల్వంచ సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని అనుగ్రహంతో ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా సంతోషంగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో తిమ్మనగారి సాకేత్, పాల్వంచ కార్తీక్ గౌడ్ పాల్వంచ దీక్షిత్ గౌడ్, పాలాట క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### ■ దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం



**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామం వినాయక నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ దుర్గా భవాని మండలి వద్ద శుక్రవారం నాడు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శు క్రవారం ఏడో రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా అన్న ప్రసన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని



స్వీకరించారు ప్రతి సంవత్సరం దుర్గా భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని దుర్గ భవాని గణేష్ మండలి సభ్యులు తెలిపారు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విగ్న లను తొలగించి వినాయకుని అనుగ్రహంతో ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మకపల్లి దుర్గాప్రసాద్. కౌడిపల్లి కృష్ణ. తిమ్మకపల్లి రాకేష్. చింతకింది మహేష్. కౌడిపల్లి ఏగొండ. చింతకింది రమేష్. తిమ్మక్కపల్లి అశోక్. చింత కింది రాజు. తిమ్మకపల్లి యాదగిరి. కోరంపల్లి సాయికుమార్. చింతకింది మల్లేశం. చింతకింది కృష్ణ కొంగోటి వీరేశం సంఘం సభ్యులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్

### ■ గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్యస్థితిపై పరిశీలన



**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని గుండ్రాత్ పల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం రోజున పోషణ అభిమాన్,పోషణ మాసం,అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.గుండ్రాత్ పల్లి అంగన్వాడీ టీచర్ తోటపెల్లి వెంకటలక్ష్మి ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలకు,పెద్దలకు హ్యాండ్ వాష్ ఎలా చేసుకోవాలో ప్రత్యక్షంగా చేయించి చూపించారు. గర్భిణీలు తీసు కోవాల్సిన పోషక నియమాలను వివరించారు. గర్భిణీలకు,బాలంతల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారులకు పోషక



విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు ఇవ్వాలన్నది ఈ పోషన్ అభిమాన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మాతా,శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కెళ్తుందని అన్నారు. ఇందు కోసం ప్రతి సంవత్సరం పోషణ్ అభిమాన్ పేరిట మాస ఉత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.సెప్టెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుంద్రాత్ పల్లి అంగన్వాడీ టీచర్ తోటపల్లి వెంకటలక్ష్మి,ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శోభన్, అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి సాయి కృష్ణ,ఆశా వర్కర్ రజిత, విఓ లు బండం విజయ,తోటపల్లి సంధ్యారాణి,సీఏ తోటపల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి

### ■ మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి,సెప్టెంబర్13(నవభూమి):** రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలని మండల మాజీ ఎం పి టి సి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా వస్తున్నారని తెలిపారు. వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేస్తున్నారన్నారు.దీంతో మొట్టమొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని పేర్కొన్నారు.దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని కృష్ణారెడ్డి కోరారు.చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లితండ్రులు సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ చేశారు.



# దేవరంపల్లి గ్రామస్తులకు సీఐఎస్ఐలకు పౌర సన్మానం




**శంకర్‌పల్లి సెప్టెంబర్ 13 నవభూమి విలేఖరి–** మోమిన్ పెట్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఎస్సై రఘునాథ్ కి అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర సలహాదారులు టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏ అబ్రహం మరియు కళాకారులు కే నర్సయ్య దేవరంపల్లి గేటు వద్ద వికెటింగ్ ఏర్పాటు చేయాలని ఎస్ఐ గకి మరియు సిఐ కి చెప్పడం జరిగింది దయచేసి మందు తాగే వారు దీన్ని గమనించగలరు

# ధర్మవరంలో ఇంటింటా ఫీవర్ సర్వే





**వాజేడు సెప్టెంబర్ 13 నవభూమి:–** మండల కేంద్రంలో పేరూరు ప్రాథమిక వైద్యశాల పరిధిలో ధర్మారం గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు.వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని గోలాల్లో నిల్వ ఉన్న నీరును పారబోశారు మురికి కాలువలో తిమోపాస్ మందు చల్లించాలి దోమలు పుట్టకుండా కొట్టకుండా చూసుకోవాలని దోమతెరలు వాడాలని ఆరోగ్యం పట్ల ప్రజలు తగు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ దారావత్ శ్రీను ఏఎన్ఎం శారద ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# గాంధీ గుండాగిరిపై కఠిన చర్యలు చేపట్టాలి

## మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 13 :** పేరు లో గాంధీ పెట్టుకొని గుండాగిరీ చేస్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ డిమాండ్ చేశారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల అరెస్ట్ కు నిరసనగా శుక్రవారం హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్ధమైన సత్తుపల్లి బి ఆర్ ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈసందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తేస్తే అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేశాడన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన అరికపూడి గాంధీకి ప్రజా పద్దుల చైర్మన్ పదవి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ లోనే ఉన్నానని గాంధీ చెప్పడం సిగ్గుచేటన్నారు.

# మండలంలోని పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు

- ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక
- కిష్టంపేట గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు సబ్ సెంటర్ లలో శుక్రవారం డ్రై డే కార్య క్రమాలు నిర్వహించారు.కిష్టంపేట గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్.మౌనిక, ఏంఎల్ఏచ్ పి డాక్టర్.వందన,జిల్లా ఏపడమిక్ టీమ్ రమేష్ కుమార్, టి.పరమేశ్వర్, ఓ.గోపి,కాపర్తీ రాజు, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,హెల్త్ సూపర్ వైజర్ సరళ,ఏఎన్ఎం లు రజిత,సరిత ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

- మండల సిపిఎం పార్టీ నాయకులు






**వీపనగండ్ల సెప్టెంబర్ 14 నవభూమి–** సీతారాం ఏచూరికి ప్రగాఢ విప్లవ జోహార్లు అర్పిస్తు భారత రాజకీయాల్లో అరుదైన వ్యక్తి సీతారాం ఏచూరి,ఎత్తిన జెండాను దించకుండా, నమ్మిన సిద్ధాంతంతో రాజీ పడకుండా అందరి అభిమానించే వ్యక్తి ఏచూరి,తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణంగా భావిస్తున్నాం,, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి,

సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య, నరసింహ, రామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలస్వామి, వెంకటయ్య మాట్లాడుతూ,,, సీతారాం ఏచూరికి ప్రగాఢ విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను, భారత రాజకీయాల్లో అరుదైన వ్యక్తి సీతారాం ఏచూరి,ఎత్తిన జెండాను దించకుండా, నమ్మిన సిద్ధాంతంతో రాజీ పడకుండా అందరి అభిమానాన్ని చూరకొన్న వ్యక్తి ఏచూరి,తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణంగా భావించాలి సుందరయ్య తర్వాత జాతీయ స్థాయిలో ఏచూరి పసిద్ధి ,సీతారాం ఏచూరి మేధావిగా అందరికీ తెలిసిన వ్యక్తి,విద్యార్థి దశలోనే యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఎన్నికై , ఉద్యమాలు చేశారు ,ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాడే అందరినీ సంఘటితం చేశారు,ఇందిరాగాంధీ రాజీనామా చేసేదాకా కదలనని బిష్మించు కూర్చున్నారు. ఇందిరా గాంధీ రాజీనామా చేయాల్సి వచ్చింది,పోరాటం అంటే మడిమతిప్పని వ్యక్తి,సీతారాం ఏచూరి లేని పోరాటాన్ని,ఊహించలేం,సీతారాం ఏచూరి సంపూర్ణ నైపుణ్యత కలిగిన వ్యక్తి..బాగా రాస్తారు , బాగా మాట్లాడుతారు,,,పోరాటంలో పాల్గొంటారు.. అందరితో కలిసి పోతారు,కమ్యూనిస్టు మేధావిగా ఉంటూనే ఇతర పార్టీల నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు,ఇండియా బ్లాక్ ను కూడగట్టడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారు,సీతారాం ఏచూరి చనిపోవడం లెఫ్ట్ ఉద్యమాలకు తీరనిలోటు,

సీతారాం ఏచూరి లేకపోవడం చాలా నష్టం, ఆయన లేరని ఊహించుకోవడమే కష్టంగా ఉంది,దేశం అత్యున్నతమైన మేధావిని, పోరాట యోధున్ని , కమ్యూనిస్టును కోల్పోయింది,అమృత్ సేన్ సైతం మేధావిగా ఏచూరి నీ గుర్తించారు. జన్ లో గోల్డ్ మెడల్ ప్లస్ త్రీ పొందిన ఏకైక వ్యక్తి సీతారాం ఏచూరి,తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి సీతారాం ఏచూరి ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ వారి కార్యదక్షిత, వారి రాతలు, అనుభవాలు మా ముందున్నాయి ఏచూరి ఆశయాలకు అంకితమై ముందుకు వెళ్తాం జోహార్ సీతారాం ఏచూరి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, నాయకులు జక్కుల ఆశన్న, ఈశ్వర్, బత్తుల రాముడు, వెంకన్న గౌడ్, మిద్దె శ్రీనివాసులు, నక్క ఆంజనేయులు, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, వెంకటయ్య, వంశి, తదితరులు పాల్గొన్నారు.ఎ

# ఇది సాగర్ కల్వా.... లేక మురికి కాల్వనా ..?

- వ్యర్థాలన్నీ ఈ కాల్వలోకే ..
- కలుషితమవుతున్న సాగునీరు ..
- దుర్వాసనతో భరించలేని కాలుష్యం



**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 13:** కల్లూరులోని సాగర్ కాల్వలన్నీ మురికి కాల్వలుగా తలపిస్తున్నాయి. వ్యర్థాలన్నీ కాలువలోకి పడేయడంతో దుర్వాసన వెలుపడుతూ భరించలేని కాలుష్యం వెంబడిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెత్తా...చెదారాలు, మృతి చెందిన కళేబరాలు, మాంసం, చేపల విక్రయదారులు వాటి వ్యర్థాలను గుట్టు చప్పుడు కాకుండా సాగర్ కాల్వలోకి విసిరి కొడుతూ చేతులు దులుపుకుంటున్నారు. ఏ చోట చెత్త, వ్యర్థాలను వేసినా ప్రజలు అభ్యంతర వ్యక్తం చేస్తుండటంతో గుట్టు చప్పుడు కాకుండా సాగర్ కాలువని అడ్డాగా మార్చుకొని కాల్వలోకి విసిరి కొడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణం పరిరక్షణకు, కాలుష్య నివారణకు అందరూ తోడ్పడాలంటూ ఎంత చైతన్య పరుస్తున్నా కొందరు దీనికి విరుద్ధంగా ఉంటూ పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు.

# పెద్ద గొల్లగూడెం వినాయక మండపంలో అన్నదానం, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు







**వాజేడు సెప్టెంబర్ 13 నవభూమి :-** మండల కేంద్రంలో పెద్ద గొల్లగూడెం గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజ అనంతరం శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న సంతర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చోరి నిందితుల అరెస్ట్




**జన్నారం,నవభూమి :-** ఉమ్మడి జిల్లాలో చోరీలకు పాల్పడిన దొంగను మండల పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. మండలంలోని కేంద్రంలోని ఎలక్ట్రికల్ అండ్ హార్డ్‌వేర్ షాపు యజమాని రాజ్ పురోహిత్ రామ్ సింగ్ ఇంట్లో ఈ నెల 8న చొరబడి 4 తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన నిర్మల్ వాసి శంకర్ రామ్‌దేవాసిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరినట్లు లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తెలిపారు. గతంలోనూ పలు దొంగతనాలకు పాల్పడ్డారని సీఐ తెలిపారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్‌లో ఓ వ్యక్తి ఇంట్లో 3 తులాల బంగారు %శీ%దొంగిలించాడని, ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, ఇచ్చోడలలో పలు చోరీలకు పాల్పడ్డారని వెల్లడించారు. జన్నారం ఎస్ఐ రాజవర్ధన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు తుకారాం, కొత్తూరు భాస్కర్ తదితర పోలీసులు నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ వారిని అభినందించారు.

# బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరైనది కాదు

■ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు సంతోష్ రావు





**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం హైడ్రా పేరుతో ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కుతున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు లు మండిపడ్డారు. శుక్రవారం నాడు మాజీ మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండించడానికి హైదరాబాద్ తరలి వెళ్తున్న నాయకులను అక్రమంగా ఎస్సై మహమ్మద్ గౌస్ అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు . ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై భౌతిక దాడికి దిగడం సరైన పద్ధతి కాదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షానికి పీఏసీ చైర్మన్ పోస్టు ఇవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకే గాంధీకి పీఏసీ చైర్మన్ ఇచ్చారని ఇది కనుక వాస్తవం కాకపోతే ఎమ్మెల్యే గాంధీ ఇంటికి వస్తానని, అక్కడ గాంధీకి బీఆర్ఎస్ కండువా కప్పి, ఇంటిపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తా అనడం తప్పే ఏమిటని అన్నారు. రాష్ట్ర ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాల అమలు తీరు పట్ల దృష్టి సారించకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం పై కక్షకట్టడం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికలలో అమలు కాని హామీలనుంచి గదినెక్కిన కాంగ్రెస్ రైతులకు ఇప్పటికీ రైతుబంధు, ఇవ్వడంలో రుణమాఫీ చేయడం లో విఫలమైందని ఆరోపించారు. పది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది మీ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఉడుదుడుకులకు అడ్డుకొని సాధించుకున్న తెలంగాణలో ఈ అరెస్టులు మాకు కొత్తేమి కాదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంగారి సంతోష్,వై కృష్ణ,ఏడుపాయల మాజీ డైరెక్టర్ యాదగౌడ్, మాజీ సర్పంచులు రాజా గౌడ్, సందీప్, లక్ష్మయ్య, చిన్న రాములు, దుర్గాప్రసాద్ గౌడ్,ఆంజనేయులు, సోమా నర్సిములు, రవీందర్,గ్యాస్ కృష్ణ, పాంద్ర వెంకటేశం,నర్సిములు, సాజిత్, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఉన్నవారికి -ఆపన్న హస్తం

■ పిలిస్తే పలికే నేత

■ బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం

■ మన వీర్లపల్లి శంకరన్నకు హార్దిక శుభాకాంక్షలు

■ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అని, పిలిస్తే పలికే నేత అని, బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం మన వీర్లపల్లి శంకరన్న అని, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు కొని ఆడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ నియమితులైన సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వెంకన్న బాబు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కృషితో, పట్టుదలతో, సుదీర్ఘ శ్రమతో పట్టువదలని విక్రమార్కుడిలా పార్టీని భుజాన వేసుకుని 10 సంవత్సరాలు నిరీక్షించి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని షాద్నగర్ శాసనసభ్యుడిగా ఎన్నికై, అనతి కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా నియమితులైన వీర్లపల్లి శంకరన్న ఎదురులేని నాయకుడిగా ఎదుగుతూ.. షాద్ నగర్ నియోజకవర్గానికే వన్నె తెస్తున్నారని, వెంకన్న బాబు శంకరన్న నాయకత్వాన్ని కొనియాడారు. అతి త్వరలోనే మన వీర్లపల్లి శంకరన్న ను మంత్రి హెూదాలో చూడబోతున్నామని వెంకన్న బాబు జ్యోతిష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అగనూరు విశ్వం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, బ్లాక్ అద్యక్షుడు బాలరాజ్ గౌడ్, సర్వేశ్వరప్ప, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి, బాబర్ ఖాన్ పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ జాబితా ప్రచురణ





**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ ల ఓటర్ లిస్ట్ జాబితాను శుక్రవారం రోజున అధికారులు నోటీసు బోర్డు పై ప్రచురించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు,యువకులు అందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోగలరని ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తేది.14/09/2024 నుండి 21/09/2024 వరకు వ్రాత పూర్వకంగా అభ్యంతరాలు తెలుప గలరని కోరారు.ఈ ఓటర్ జాబితాను 2024 పార్లమెంట్ ఎలక్షన్ జాబితా నుండి తీసు కోవడం జరిగిందని,ఎలక్షన్ తర్వాత కొత్తగా ఓటర్ అప్లై చేసుకున్న వారిది ఇంకా అప్డేట్ కాలేదని తెలిపారు.ఇట్టి జాబితాలో ఓటు హక్కు లేని వారు,18 సంవత్సరాలు నిండిన వారు మీ సేవా లో ధరకాస్తు చేసు కోగలరని తెలిపారు.గ్రామ పంచాయతీ ల ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే వరకు అప్లై చేసుకున్న వారి పేర్లు ఓటర్ జాబితాలో చేర్చే అవకాశం ఎలక్షన్ కమిషన్ ఇవ్వవచ్చు కనుక ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,సిబ్బంది పాల్గొన్నారు.

# యాక్సిడెంట్‌తో కాలు విరిగిన వ్యక్తికి ఆర్థిక సాయం

## మోమిన్పేట్ మాజీ ఎంపీపీ ఓగు మాలయ్య



**మోమిన్పేట్ నవభూమి ప్రతినిధి-** మోమిన్పేట్ గ్రామానికి చెందిన చెట్టుకింద సంగన్న అనే వ్యక్తి గత 15 రోజుల క్రింద యాక్సిడెంట్ కావడంతో కాలు విరిగి అనేక గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న మోమిన్పేట్ మండల మాజీ ఎంపీపీ తన నివాసని వెళ్లి ఆరోగ్యం పరిస్థితి తెల్సుకొని తన వంతు సాయంగా 5000రు ఆర్థిక సాయం అందించారు కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబేలన్నగారి భూపతిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించిన జిల్లా అకాడమిక్ టీమ్





**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిఎచ్.మధుసూదన్ ఆదేశాలతో జిల్లా ఆపడమిక్ టీమ్ సభ్యులు శుక్రవారం కాటారం మండల కేంద్రం లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ ను సందర్శించారు.సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా జ్వరాల గురించి ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ డెంగ్యూ జ్వరాలు వచ్చినట్లయితే జిల్లా ఏపడమిక్ టీంకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ప్రైవేట్ ఆసుపత్రులలో టెస్ట్ లకు సంబంధించిన ధరల గురించి డిస్ ప్లే ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి ఎపడమిక్ టీం రమేష్ కుమార్ తెలియజేసాడు.ఒకవేళ ఇష్టారాజ్యంగా వ్యవహరించి నట్లయితే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను ఘనంగా సన్మానించిన లక్ష్మీనారాయణ స్పెల్లింగ్ స్టేషన్ యజమాని మధుకర్ రెడ్డి












**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల పరిధిలోని దేవరాపల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీనారాయణ ఫీలింగ్ స్టేషన్ యజమాని శంకర్పల్లి మాజీ జెడ్పిటిసి తనయుడు మధుకర్ రెడ్డి మోమిన్ పేట సిఐని మర్యాదపూర్వకంగా కలిపి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో విశిష్ట సేవలు అందించి మోమిన్ పేట మండలానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం ఎంతో గర్వకారణమన్నారు శాంతిభద్రపల పరిరక్షణ కోసం పాటుపడి ప్రజలందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధిలో రాణించాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- బాలానగర్లో మొబైల్ షాప్, లేడీస్ కార్నర్ షాపుల ప్రారంభోత్సవం




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** యువత ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆ వ్యాపారంలో రానుంచి పలువురికి ఉపాధి కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఈమెరకు బాలనగర్ మండల కేంద్రంలోని స్టేషన్ రోడ్ లో గల చందు మొబైల్ షాప్ ను, అలాగే ఓ లేడీస్ కార్నర్ షాపులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వయం ఉపాధిని ఎంచుకొని మొబైల్ రిపేర్ రంగంలో పలువురికి ఉపాధి కల్పిస్తున్న చంద్రకాంత్ రెడ్డిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు

**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున సబ్ స్టేషన్ పల్లె గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు,భజన, కీర్తనలు చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు.నవరాత్రుల్లో బాగంగా ఏడవ రోజు గారెపల్లి గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించి,జక్కు పద్మ – మొగిలి దంపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు.ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తీయబడునని కమిటీ సభ్యులు తెలిపారు.రుసుం10/- చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసుకో గలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేసారు. ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.చింతకాని క్రాస్ గణేష్ నగర్ గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. కాటారం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేసారు.ఏడవ రోజు గణపతి పూజా కార్యక్రమం లో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.గారేపల్లి లోని ఆదర్శ పాఠశాలలో 24 గంటల భజన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు.













# ఆసరా లేని విద్యార్థులకు కలెక్టర్ భరోసా!

**కొత్తగూడెం సెప్టెంబర్ 13 (తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి బ్యూరో చీఫ్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యారంగంపై దృష్టి సారిస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పని, నిర్మాణాలు క్రమంలో ఉండేలా ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నారు. ప్రతి పాఠశాలలో ఉపయోగకరంగా ఉండే చెట్లు నాటడం, ఇంకుడు గుంతలు తవ్వించడం చేస్తున్నారు. వాన నీటిని వృధాగా పోనీయకుండా నీటి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. వీలున్నప్పుడల్లా పాఠశాలలను సందర్శిస్తూ వాటి పనితీరును అంచనా వేస్తున్నారు. ఇటీవలే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. సర్వ శిక్ష అభయాన్ పథకంతో నిర్వహించబడే ఈ ప్రత్యేక పాఠశాలలో అనాథలు, వీధి బాలురు, బాలకార్మికులు, పాక్షిక అనాథలు, ఆయా కారణాలతో చదువు మానేసిన పిల్లలకు ఉచిత భోజనంతో పాటు సాధారణ పాఠశాలలో నిర్వహించినట్లుగానే పాఠాలను బోధిస్తుంటారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 80 మంది బాలురు విద్యనభ్యసిస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



**చొప్పదండి,సెప్టెంబర్13(నవ భూమి):** బీ.ఆర్.ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి జరిగిన నేపథ్యం లో మాజీమంత్రి హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ బయల్దేరిన బీ.ఆర్.ఎస్ నాయకులను చొప్పదండి పోలీసులు అరెస్టు చేసి ఠాణా కు తరలించారు.తెల్లవారు జామునే మొదలైన అరెస్టుల పర్వంను బీ.ఆర్.ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఒక ఎమ్మెల్యే పైనే దాడి చేస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ప్రశ్నిస్తే అరెస్టులు,నిరసన తెలిపితే అరెస్టులు పరిపాటిగా మారిపోయాయని,కాంగ్రెస్ సర్కారు తీరు మార్చుకోవాలని బీ.ఆర్.ఎస్ నాయకులు అన్నారు.అరెస్టు అయిన వారిలో..పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి,కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్,నలుమాచు రామకృష్ణ, ఇప్పనపెల్లి సాంబయ్య,మాచర్ల వినయ్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మారం యువరాజ్ కో- ఆప్షన్ ఎం. డీ అజ్జు,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మావురం మహేష్, నరేష్ రావన్, పెద్దెల్లి అనిల్,గాండ్ల లక్ష్మణ్,పోరాండ్ల నితీశ్,చింటూ ఉన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను ఘనంగా సన్మానించిన లక్ష్మీనారాయణ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని మధుకర్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల పరిధిలోని దేవరాపల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీనారాయణ ఫీలింగ్ స్టేషన్ యజమాని శంకర్పల్లి మాజీ జెడ్పిటిసి తనయుడు మధుకర్ రెడ్డి మోమిన్ పేట సిఐని మర్యాదపూర్వకంగా కలిపి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో విశిష్ట సేవలు అందించి మోమిన్ పేట మండలానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం ఎంతో గర్వకారణమన్నారు శాంతిభద్రపల పరిరక్షణ కోసం పాటుపడి ప్రజలందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్నకొండ అంగన్వాడి కేంద్రంలో సభ



**చొప్పదండి,సెప్టెంబర్ 13 (నవభూమి):** చొప్పదండి మండలం ఆర్నకొండ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఎస్ ఎ ఎం, ఎం ఎ ఎం, ఎస్ వి డబ్ల్యు పిల్లల పోషణ స్థాయి తల్లులకు వివరించారు.ఆకుకూరలు, కూరగాయలు చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరిశుభ్రత, డ్రైడే పాటించాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జకీర్ హుస్సేన్, రాజయ్య పల్లె అంగన్వాడీ టీచర్లు, ఆర్నకొండ అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, శైలజ, అమృత, సరోజ ఏఎన్ఎం అరుణ, ఆశ వర్కర్లు రాజమణి, పద్మ, మంజుల, వనిత, వి ఓ ఏ లు పద్మ,కవిత పాల్గొన్నారు.

# కొంపల్లిలో మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు హౌస్ అరెస్ట్

- బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి
- అక్రమ అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి:** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా బిఆర్ ఎస్ కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడికి నిరసన గా మాజీ మంత్రి బీఆర్ ఎస్ కార్యకర్తలు హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునివ్వడం తో మెదక్ జిల్లా లో బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని కొంపల్లి లోతన నివాసం లో హౌస్ అరెస్ట్ చేశారు.



అలాగే మెదక్ పట్టణంలో ని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ ,కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, మండల నాయకులు జయరాం రెడ్డి, ప్రభాకర్ , గంజి నవీన్ లను ముందస్తుగా ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అక్రమ అరెస్టుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా తమ పార్టీ నాయకులు కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమ అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ వారి అనుచరులను కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులను కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారని వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ

# వాటి ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

- ప్రతి ఒక్క విద్యార్థికి వ్యవసాయంపై అవగాహన ఉండాలి
- రైతు రెండు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో మట్టి నమూనాలు సేకరించాలి
- మట్టి పరీక్షతో ఎంత పోషకాలు లభ్యమవుతున్నాయో..! ఎంత ఎరువులు వేయాలో తెలుస్తుంది
- జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల





**నవభూమి సెప్టెంబర్ 13 బయ్యారం-** బయ్యారం మండలం నామాల పాడు పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ సమక్షంలో స్థానిక వ్యవసాయ అధికారి రాంజీ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ,మరియు మట్టి పరీక్ష వాటి ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, కెవికె సైంటిస్ట్ క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఏడవ తరగతి విద్యార్థి విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులను చైతన్యం పరిచారు.. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులందరూ రైతు కుటుంబాల నుండే వచ్చారు కాబట్టి ప్రతి ఒక్కరు ఈ విషయం అవగాహన పెంచుకొని మీ యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా కెవికె మల్యాల సైంటిస్ట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు రెండు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో జిగ్జాగ్ పద్ధతిలో ఆఫ్ కిలో మట్టి వచ్చేవరకు మట్టి నమూనాలు సేకరించి మల్యాల ల్యాబ్ కు పంపించాలని, మట్టి పరీక్ష చేయించుకోవడం వలన మట్టిలో ఎంత శాతం పోషకాలు లభ్యమవుతున్నాయో..! ఎంత మోతాదులో ఎరువులు వేయాలో ఎరువుల సూచిక ఉంటదని దీంతో వ్యవసాయ ఖర్చులు తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# అయ్యో పాపం సర్వం కోల్పోయిన రావిరాల

- చెరువు తెగింది ఊరు మునిగింది
- పొలాలు ఉసిక మేటలు బొందలు మార్పు
- కడారి వీరయ్యవి 40 గొర్రెలు వరద వరదకు గల్లంతు
- ఫ్రిజ్లు కూలర్లు టీవీలు నీళ్లలో పడి కాలిపోగా
- సరుకులు అన్ని నీట మునిగినవి
- జిల్లాలో మొదటి వరుసలోనే దెబ్బతిన్న రావిరాలను విస్మరించిన కేంద్ర బృందం
- రావిరాల గ్రామాన్ని ఇంచార్జ్ మంత్రి కూడా సందర్శించి వెళ్లారు
- నేటికీ జిల్లాలో అందని ప్రభుత్వ సహాయం
- రావిరాలను ప్రభుత్వం ఆదుకునేనా
















**మద్దినేని గుట్టయ్య / మహబూబాబాద్ జిల్లాబ్యూరో నవభూమి–** ఇటీవల వచ్చిన భారీ వరదలు ఎడతెరిపిలేని వర్షాలకు చెరువుల కుంటలు పొంగి ప్రవహించడమే గాక అనేకచోట్ల చెరువులకు గండ్లు పడ్డాయి. మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామం పూర్తిగా నీటిలో మునిగి గ్రామం నిరాశ్రయంగా మిగిలింది. ఇదే మండలంలోని రాజుల కొత్తపల్లి చెరువు తెగిపోవడంతో ఆ చెరువు నీరంతా రావిరాల చెరువులోకి రావడం దీంతో రావిరాలచెరువు కూడా గండి పడింది అయితే చెరువు ఊరు పై భాగంలో ఉంటుంది. ఊరు చెరువు కింద ఉండటం వల్ల అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉండగా ఊరంతా నీటితో కమ్ముకుంది. ప్రజలు చేరుకున్న లోపే ఇంటి సగం వరకు నీరు చేరడంతో ఇదే ఊరిలో ఉన్న భవనాలపైకి జనం ఎక్కి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఆ రాత్రంతాజాగారం చేశారు. కట్టు బట్టలతోనే భవనాలపైకి వెళ్లారు. ఈ నీటి వరవడికి ఫ్రిజ్లు లు, కూలర్లు, టీవీలుకాలిపోయాయి, బియ్యం తడిసి ముద్దగా, ఇంటి సరుకులు అన్ని కొట్టుకుపోయాయి, దాదాపుగా 15 ఇల్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ఒక 20 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గోడలు కూలిన వి, ఇది పైకప్పు రేపు లేచిపోయినయ్, భారీ శబ్దంతో ఒకసారిగా వచ్చిన వరద వల్ల. ప్రజలు భయాందోళన చెందారు. ఉధృతంగా వేగంగా ప్రవహించిన వరద తాకిడికి 150 ఎకరాల వరకు ఇసుక మేట వెయ్యగా, మరికొన్ని ఎకరాలు వందల ఎకరాలు నామరూపాలు లేకుండానే కనిపిస్తున్నాయి. ఇదే గ్రామానికి చెందిన వీరయ్య కు చెందిన 40 గొర్రెలు ఈ వరదల్లో కొట్టుకుపోయాయి. చెరువుకట్టకు పూర్తిగా గండి పడటం వల్ల చెరువులోని నీరంతా ఖాళీ అయింది . ఈ చెరువు పైన ఆధారపడి సాగులో ఉన్న 800 ఎకరాల వరి పంట ప్రశ్నార్థకంగానే మారింది. ఈ పంట చేతికి రావటం కష్టమే. దీంతో రైతాంగం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోభారీగా నష్టం జరిగిందంటే ముందు వరుసలో రావి రాలే ఉంటుంది అటు తర్వాతనే మిగతా గ్రామాలు ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర బృందం రావిరాలను తప్పనిసరిగా సందర్శించాల్సి ఉండే, కారణాలు తెలియదు గాని ఈ గ్రామం వైపు కేంద్ర బృందం చూపు పడలేదు, అడుగులు రాలేదు, కేంద్ర బృందం వస్తుందని తమ గోడును చెప్పుకోవాలని ఎదురుచూసిన గ్రామస్తులకు నిరాశ మిగిలించింది కేంద్ర బృందం. ఈ గ్రామంలోని కోరుకుప్పల నరేష్, తిప్ప నర్సమ్మ, కడారి వీరయ్య, తిరున గిరి నరసింహ చారి, మరికొందరి ఇల్లు వరదలకు కొట్టుకుపోయాయి, మరికొందరికి సంబంధించి గోడలు కూలిపోగా రేకులు లేచిపోయాయి రావిరాల గ్రామంలో 150 ఇండ్లకు పైగానే వరద తాకిడికి దెబ్బతిన్నాయి, కట్టుబట్టలతోటి తప్ప ఇంట్లో నుండి ఒక వస్తువును కూడా తీసుకొని పోలేదు. అందుకు కారణం అర్ధరాత్రి అకస్మాత్తుగా వరదరావడం వల్ల ముందు బతకాలని ఆలోచనతోనే పరుగులు తీసి భవనాల పైకి పోవాల్సి వచ్చింది. దీంతో అన్ని వస్తువులను వదులుకున్నారు. ఆ వస్తువులన్నీ నీట మునిగిపోయాయి. తాళ్లపల్లి సాగర్ చెందిన ఆటోనీటి వరవడికి కొట్టుకుపోయింది. కడారి వీరయ్య కు చెందిన 40 గోర్లు వరదలో కొట్టుకుపోయాయి. ప్రభుత్వంచనిపోయిన గొర్లకు మేకలకు ఒక్కొక్క దానికి 5000 ఇస్తానని చెప్పి నేటికీ బాధితులకు అందజేయలేదు, ఇండ్లు కూలిపోయిన వారికి, నిరాశ్రయులకు, 10000 ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇచ్చింది లేదు. ఈ దెబ్బతిన్న గ్రామాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తో పాటు స్థానిక ఎమ్మెల్యే కూడాసందర్శించారు. తాము ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కానీ ఆదుకున్నది లేదు బాధితులకు సహాయం అందింది లేదు. రాష్ట్ర మంత్రి వచ్చింది పోయింది నిరాశ్రయులకు సాయం అందలేదు. ఇదే సమయంలో కేంద్ర బృందం వస్తే తాము ఎంత నష్టపోయాము ఎన్ని పొలాలు ఇసుకమేట వేశాయో, ఎన్ని పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయో, ఈ పొలాలు మరలా సాగులోకి రావాలంటే భారీగా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది తమ ఇండ్లు కూలిన విషయాన్ని కేంద్ర బృందానికి చెప్పాలని ఎంతగానో ఎదురు చూసినప్పటికీ ఎందుకో కేంద్ర బృందం తమ పట్లకనికరం చూపలేదు. కేంద్ర బృందముకు సమాచారం లేఖన జిల్లా యంత్రాంగమే సమాచారం ఇవ్వకన కారణాలు ఏమైనా భారీగా దెబ్బతిన్న రావిరాలను కేంద్ర బృందం సందర్శించకపోవడాన్ని రాజకీయ పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. రవి రాల గ్రామానికి కేంద్రం ఏ మేరకు నిధులు ఇచ్చిఆదుకుంటుందో లేదో చూడాలి.

**ప్రభుత్వ సహాయం అందడం లేదు**

**స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చాయి**

ప్రజలు నీట మునిగి నిరాశ్రయులుగా మారి 14 రోజులైనా ప్రభుత్వ నుండి పైసా సాయం అందలేదు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పప్పు ఉప్పు బియ్యం కూరగాయలు ఇచ్చి పోవటం వలన కడుపు నింపుకుంటున్నామని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తే కడుపునిండే పరిస్థితి ఉండేది కాదని ప్రభుత్వ తీరు పట్ల బాధితులు ఆగ్రహంతోనే ఉన్నారు. ముందు అసలు ప్రభుత్వం సహాయ సహకారం అందించాలి కానీ ఆ పని చేయడం లేదుస్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి సాయం అందించకపోతే తాము అనేక ఇబ్బందులు పడేవారిమని స్వచ్ఛంద సంస్థలకు రాజకీయ పార్టీలకు రావిరాల లోని ప్రజల్ను కృతజ్ఞతలు తెలిపారు.

రావిరాలతోపాటు జిల్లాలో మునిగి, దెబ్బతిన్న ఏ గ్రామానికి కూడా ప్రభుత్వ సహాయం అందలేదు.

**వరదలకు ఇల్లు కొట్టుకపోయిన గొర్లు కూడా కొట్టుకుపోయినయ్, బట్టు చైతన్య**

అకస్మాత్తుగా రాత్రి రెండు నుంచి మూడు గంటల సమయంలో చెరువు కట్ట తేగి ఊరంతా జలమయ్యగాటం కావటం వరద వేగానికి గ్రామంలోని కొన్ని ఇండ్లు కొట్టుకుపోగా, కడారి వీరయ్య కు సంబంధించిన 40 గోర్లు ఈ వరద నీటిలోనే కొట్టుకుపోయాయి, తాళ్లపల్లి సాగర్ కు సంబంధించిన ఆటో కూడా కొట్టుకుపోయింది, చెరువు గండిపడటం వల్ల 100 నుండి 150 ఎకరాల పంట పొలాలు నామరూపాలు లేకుండా బొందలుగా మారాయి, చెరువు గండి పడటంవల్ల వళ్ల ప్రస్తుతం ఈ చెరువు కింద ఉన్న 8 ఎకరాల వరి పంట ప్రశాంతంగానే మారిందని. ఊరంతా పూర్తిగా దెబ్బతిని నిరాశ్రయులుగా ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర బృందం రావిరాలకు రాకపోవడం బాధగా ఉందని బట్టు చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు

# తెలంగాణ రాష్ట్రానికి మరో 3 వైద్య కళాశాలలు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కింది

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్



**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు వైద్య కళాశాలలు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకే దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన గత పాలకులకు చెంప పెట్టు లాగా మారిందని మూడు మెడికల్ కాలేజీలు మంజూరు చేయించడం చూస్తుంటే వారి కడుపులో మంట కనబడుతుందని ఆయన ఆరోపించారు పది సంవత్సరాల పాటు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తూ ఉండడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా బి.ఆర్.ఎస్ నాయకులు తమ వ్యవహార శైలి మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహాలు సూచనలు క్రీస్తు సహకారం అందించాలని ఆయన సూచించారు

# జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన ముదిరాజ్ సంఘం



**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఆర్యవైశ్య సోదరులు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికై మొట్ట మొదటి సారిగా కాటారం ముదిరాజు సంఘం గణపతి నవరాత్రి ఉత్సవాలకు వచ్చిన పవిత్రం శ్రీనివాస్ ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్య క్రమంలో నాయిని శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్,అట్టెం పోచయ్య,గడ్డం చంద్రయ్య,పున్నం రమేష్,నాయిని పవన్,రాజు, మౌనిక, అనిత, శిరీష తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ ముదిరాజ్ సంఘా సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశాడు.

# వైశ్య భవన్ మంటపంలో కుంకుమ పూజ

**చొప్పదండి,సెప్టెంబర్ 13 (నవభూమి)** చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైశ్యభవన్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, వైస్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమీషనర్ నాగరాజు,ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# డ్రాఫ్ట్ ఎలక్టొరల్ రోల్స్‌ను పబ్లిష్ చేశారు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 13 ( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీపతి బాపు రావు ఆధ్వర్యంలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల యొక్క డ్రాఫ్ట్ ఎలక్టొరల్ రోల్స్ ను పబ్లిష్ చేశారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు పాల్గొని ఓటర్ లిస్టుల యందు వారి యొక్క పేరును చూసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో డిఎల్ పిఓ , మరియు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ శ్రీపతి బాపు రావు, పంచాయితి కార్యదర్శి ఏ.సుమన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# షిర్డీసాయి భజన మండలి ఆధ్వర్యంలో భజనలు



**చొప్పదండి,సెప్టెంబర్13(నవభూమి):** విఘ్నేశ్వరస్వామి నవరాత్రోత్సవాల సందర్భంగా షిర్డీసాయి భజన మండలి నిర్వాహకులు దండె లింగన్న, గురువు పిట్టల రఘు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాలలో ఉత్సవ కమిటిల ఆహ్వానం మేరకు మండలి సభ్యులు భజనలు చేస్తున్నారు. సంతోష్ నగర్ శివగణేష్ వినాయక మండపం వద్ద శుక్రవారం ఘనంగా భజన నిర్వహించారు.సాయిబాబా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి భజనమండలి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో దూస రాము, దండె కొమురయ్య, పూదరి నారాయణ, రాములు, కొక్కుల మునిందర్, ప్రణీత్, మంచికట్ల విఠల్, మంచికట్ల మల్లేష్, చీకట్ల లచ్చయ్య , బత్తుల రవి, దండె సత్యానంద్, కొత్తపెల్లి శ్రీనివాస్, దండె లావణ్య, దూస లావణ్య, మంద విజయ, దూస శారధ, అరుణ, తాటిపెల్లి స్వప్న పాల్గొన్నారు

# నేడు వెంకటేశ్వర స్వామి వారి తత్వంపై ప్రవచన కార్యక్రమం

**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 13:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు శనివారం శ్రీవెంకటేశ్వర స్వామివారి తత్వంపై బాల బ్రహ్మానంద సరస్వతి వారిచే ప్రవచన కార్యక్రమంజరగనున్నదని ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహనరావు తెలిపారు.కావున ఇట్టి ప్రవచన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి లీలలు తెలుసుకోవాల్సిందిగా కోరారు.ఆలయంలో ఉదయం 9 గంటల నుండి ఈ ప్రవచన కార్యక్రమం జరుగుతుందని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందిస్తారని,భక్తులు హాజరై స్వామి ..

# వినాయక నిమజ్జనాలకు డీజే సౌండ్ బాక్సులు నిషేధం

## వెంకటాపురం సిఐ బండారి కుమార్



**వాజేడు సెప్టెంబర్ 13 నవభూమి:–** ములుగు జిల్లాలో వెంకటాపురం,వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుని విగ్రహాల నిమజ్జనాల ఊరేగింపులలో, డిజె సౌండ్ బాక్సులు నిషేధమని వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలిపారు.ఆయా గ్రామాల ఉత్సవ కమిటీలు,నిమజ్జన సమయాల్లో చెరువులు, కుంటలు, గోదావరి నదులలో నీటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీలు ఎవరైనా పోలీస్ శాఖ ఉత్తర్వులను ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.నవరాత్రి ఉత్సవ కమిటీ భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని వెంకటాపురం సిఐ బండారి కుమార్ అన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు



**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 13 నవభూమి:** పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ గణేష్ మండలి వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన పూజ మహోత్సవం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే సరిచూసుకోండి : ఎంపీడీవో శ్రీనివాసరావు



**వీపనగండ్ల సెప్టెంబర్ 14 నవభూమి –** వీపనగండ్ల మండల కేంద్రం లోని ప్రజలు మండల ప్రజాభివృద్ధి కార్యాలయంలో మరియు 14 వ గ్రామపంచాయతీ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ఉంచామని ప్రజలు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 21 వ తేదీ వరకు పంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా తెలపాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఓటర్ల చివరి జాబితాను ఈనెల 28వ తారీకు నాడు ప్రచురిస్తామని వారు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇచ్చారు.

# సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో పోషణ మాసం



**చొప్పదండి ,సెప్టెంబర్ 13 (నవభూమి):** ఐ సీ డి ఎస్ ఆధ్వర్యంలో చొప్పదండి సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత,రక్త హీనత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మొబైల్ వాడకం, వ్యకి గత పరిశుభ్రత,హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహనా కలిపించారు. పిల్లలకు హెల్త్ డిపార్టుమెంటు వాళ్ళు హెల్త్ క్యాంపు పెట్టి ఐ చెకప్ హెచ్ బి టెస్ట్ లు నిర్వహించారు. టాబ్లెట్స్ పంపిణి చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి సుజాత,సీ డి పి ఓ కస్తూరి, ఏ సీ డి పి ఒ నర్సింగరాణి, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, ఆర్ బీ యస్ కె టీం ,ఐసి డి ఎస్ సూపర్వైసర్ రమాదేవి ,సఖి కో ఆర్డినేటర్ లక్ష్మి, మహిళా సాధికారత డి యం సి కో ఆర్డినేటర్ శ్రీలత,జెండర్ స్పెషలిస్ట్ శైలజ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రోమిలా హాజరయ్యారు. తదుపరి మండల సమైక్య సమావేశానికి హాజరై వి ఓ ఏలకి అవగాహనా కల్పించారు. ఏపీఎం నర్మద, సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు

# బీర్ నగర్ మండపంలో కుంకుమ పూజ



**చొప్పదండి, సెప్టెంబర్13 (నవభూమి):** శ్రీ విఘ్నేశ్వర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బీర్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో రాజన్నల తిరుపతి, నిట్టు శ్రీనివాస్, బండారు అనిల్, నిట్టు మునేష్,బండారి రాయుడు,గుంటి సాగర్, వీర బ్రహ్మచారి,బండారి సాయి, శేఖర్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంలో 500/- లకే గ్యాస్ అమలు

## మేడిపల్లి గ్రామ పంచాయతీలో 92 మందికి మంజూరి పత్రాలు పంపిణీ చేసిన కార్యదర్శి రాకేష్



**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం లో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలండర్ పథకానికి ఎంపికైన ప్రతి రేషన్ కార్డు లబ్ధి దారులకు మంజూరి పత్రాల ను ఇచ్చే కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభించగా మేడిపల్లి గ్రామ పంచాయతీలో కొంత మందికి శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శాగంటి రాకేష్ ఇవ్వడం జరిగింది.రెండు రోజులలో ప్రతి ఇంటికి వచ్చి మంజూరు లెటర్స్ ఇవ్వడం జరుగుతుందనీ,బస్వాపూర్, మేడిపల్లి లో మొత్తం 92 మంది లబ్ది దారులకు మంజూరి పత్రాలు రావడం జరిగిందనీ కొత్తగా అప్డేట్ చేసుకున్న వారికి మళ్ళీ వచ్చే లిస్ట్ లో పంపిణి చేయడం జరుగుతుందనీ తెలిపారు.

# ఆ చారిటబుల్ ట్రస్ట్ తో మాకు సంబంధం లేదు

## లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామ సహాయం వెంకట్ రెడ్డి, మహబూబాబాద్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి-** మహబూబాబాద్ లో ఇటీవల లయన్స్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీ సత్య లైన్స్ కంటి హాస్పిటల్ పేరిట ఏర్పాటు చేసిన ఆసుపత్రి కి మహబూబాబాద్ లయన్స్ క్లబ్ కు ఎలాంటి లావాదేవీలు కానీ ఆర్థిక పరమైన సంబంధాలు లేవని లయన్స్ క్లబ్ రిజియన్ %ఎ×% చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి, మహబూబాబాద్ క్లబ్ ప్రసిడెంట్ యాళ్లమురళీధర్ రెడ్డి, అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ అనుమాల వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మహబూబాబాద్ లయన్స్ క్లబ్ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వెల్లడించారు. పూర్వంలో మాదిరిగానే తమ క్లబ్ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. లైన్స్ క్లబ్ పీరిట ఏర్పాటు చేసుకున్న హాస్పిటల్ కు మహబూబాబాద్ లైన్స్ క్లబ్ కు ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఇదిమహబూబాబాద్ క్లబ్ తీర్మానం మేరకు కొనసాగుతుందన్నారు

# దేశంలో కాంగ్రెస్ ప్రతి పక్షం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఫలితం శూన్యం


# సభ్యత్వ నమోదులో కార్యకర్తలు దూసుకెళ్లాలి

## కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపి రఘునందన్ రావు పిలుపు




**మెదక్ ప్రతినిధి నవభూమి-** దేశంలో బీజేపీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి లో ప్రపంచ దేశాల్లో ముందుకు దూసుకెళ్తుందని కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపి రఘునందన్ రావు అన్నారు. శుక్రవారంమెదక్ బీజేపీ జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపి రఘునందన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సభ్యత్వం పై దిశానిర్దేశం చేస్తూ తెలంగాణా రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందన్నారు. ఇప్పుడు దేశంలో ప్రతిపక్షం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. మోడీ నాయకత్వం లో దేశం అభివృద్ధి లో ప్రపంచ దేశాలలో ముందుకు దూసుకెళుతోందన్నారు. మారిన భారత్ కు ప్రపంచానికి చాటి చెప్పేలా అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసి మోడీ కి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. గతంలో 95 శాతం సెల్ ఫోన్ లు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునేవారమని ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఐ ఫోన్, ఆపిల్ ఫోన్ లు వంద శాతం భారత దేశంలో తయారయ్యి విదేశాలకు ఎగుమతి జరుగుతుందని గుర్తుచేశారు. ఈ ఫోన్ తయారీ కంపెనీలు ప్రారంభించినప్పుడు కొత్తగా 6లక్షల50వేల ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అందులో 70 శాతం మహిళ ఉద్యోగుల కు ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పంజా విజయకుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మహిళ మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ,మండలాల అధ్యక్షులు రంజిత్ రెడ్డి,ప్రభాకర్, తో పాటు తదితరులుపాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలు ఇవ్వాలని గణపతికి పూజలు



**చొప్పదండి,సెప్టెంబర్ 13 (నవభూమి):** కాట్నపల్లిలోని అంబేడ్కర్,బస్టాండ్ ఏరియా వద్ద గత తొమ్మిది సంవత్సరాల నుంచి బొజ్జ గణపతిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు భక్తులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా దేవునికి దూప, దీప, నైవేద్యాలతో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటతో విలసిల్లాలని పొద్దున సాయంత్రం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తాజా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన పరిష్కారం లేదా

## పది రోజుల క్రితం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న బాధితుడు రామిళ్ళ రాజబాబు ఆవేదన





**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తే ప్రజలకు సత్వరం న్యాయం జరుగుతుందని ఇప్పటివరకు వేచి చూశా కాని పరిష్కారం లేదని కాటారం కు చెందిన ధరకాస్తు దారుడు రామిల్ల రాజబాపు ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి పది రోజులు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడి వలె నిమ్మకు నిరేత్తినట్లు కాటారం డివిజన్ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనీ పేర్కొన్నాడు.ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినా కూడా పరిష్కారం కావాలంటే నెలలు గడవాల్సిందేనా ప్రజల కష్టాలు తీరేది ఎన్నడు అని తన ఆవేదనను వ్యక్త పరిచాడు.జిల్లా కలెక్టర్ భూపాలపల్లి గారికి దరఖాస్తు ఇచ్చిన కూడా జిల్లా ఎక్సైజ్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డాడు. నువ్వు వైన్ షాపుల యజమానులకు, ఎక్సైజ్ అధికారులతో కుమ్మక్కు అయ్యావా,అందుకే బెల్టు షాపులు మూయకుండా కింగ్ ఫిషర్ బీర్లు కౌంటర్ మీద అమ్మడం లేదా అని ప్రజలు నన్ను ఎంతకు అమ్ముడు పోయావు వైన్ షాప్ లకు కు అని నన్ను హేళన చేస్తున్నారని తన బాధను వ్యక్తం చేశాడు.

# వరద బాధితులకు సహాయం

## 15 మంది బాధితులకు సామాగ్రి పంపిణీ

**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 13:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలో మున్నేరు వాగు పరిసరాల్లోని ప్రజలు వరద ప్రభావానికి గురై చిన్నాభిన్నమయ్యారు. వరద బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కల్లూరుకు చెందిన దారా సురేష్ తన తండ్రి దారా నాగేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా సురేష్ ఖమ్మంలోని తన స్నేహితులు చందు, దీపు సహకారంతో రూ. 700 విలువగల నిత్యవసర సామాగ్రి కిట్టును తయారుచేసి 15 వరద బాధితులకు శుక్రవారం అందజేశారు. ఈ కిట్టులో బాధితులకు ఉపయోగపడే దుప్పట్లు, టవల్స్, గోధుమపిండి, పేస్టు, టూత్ బ్రష్ లు, ఎల్ఈడి బల్బులు, సేమియా ప్యాకెట్లు, శానిటరీ వస్తువులు ఇంటింటికి తిరిగి అందజేశారు. సురేష్ మానవత్వంతో తన వంతు సహాయం వరద బాధితులకు అందజేసినందుకు పలువురు అభినందించారు.

# శాంతియుతంగా నిమజ్జనాలు జరపాలి: ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**పాపన్నపేట సెప్టెంబర్ 13 నవభూమి:** ప్రజలు శాంతి యుతంగా భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు చేసుకోవాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... భక్తి శ్రద్ధలతో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. చెరువుల నిండుగా ఉన్నందున నిమజ్జన సమయంలో వాటి వద్దకు చిన్న పిల్లలను తీసుకెళ్లవద్దని తెలిపారు. రాత్రి అయ్యేలోపు నిమజ్జనాలు చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక సౌండ్ ఉన్న స్పీకర్లు, డీజేలు ఉపయోగించకూడదని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

# పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన ప్రవీణ్



**జన్నారం, నవభూమి :-** మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీ జువ్విగూడకు చెందిన తుకారాం గత అయిదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేవైఎం మండల అధ్యక్షుడు మడుగు ప్రవీణ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం మాజీ మంత్రివర్యులు హరీష్ రావును అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా హైదరాబాద్ వెళ్లి తనకు సానుభూతి తెలిపేందుకు ప్రయత్నించిన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించడం హేయమైన చర్య అని పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండలంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావుకు మద్దతుగా నిరసన తెలపడానికి హైదరాబాద్ బయలుదేరుతున్న తమను అక్రమంగా అరెస్టు చేశారని బాలానగర్ మండల మాజీ వైఎస్ ఎంపీపీ వద్ద వెంకటాచారి తదితరులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షులు పి శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ వెంకటా చారి, గుడిసెల యాదయ్య, చెన్నా రెడ్డి, లింగు నాయక్, ఇప్పలపల్లి గణేష్ గౌడ్, రవీందర్ నాయక్, చిల్కమరి నర్సింలు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితా ప్రదర్శన

**జూలురుపాడు, సెప్టెంబర్ 13 (నవభూమి)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం శుక్ర వారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో 2024 గ్రామపంచాయతీ ల ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితా ను పంచాయతీ .

# శ్వేత లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి

## ఆకాంక్షించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఆవంచలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డిని పరామర్శించిన బండ ప్రకాష్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి అకాల మరణం ఎంతో బాధ కలిగించిందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం ఈమేరకు డాక్టర్ లక్ష్మారెడ్డి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలో శ్వేతలక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మత్స్యశాఖ మాజీ చైర్మన్ సత్యనారాయణ, జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోరేపల్లి రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సెంట్రల్ డ్రగ్ కేంద్రం ఏర్పాటు-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**(మంచిర్యాల సెప్టెంబర్ 13 నవభూమి)** జిల్లాలో ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ డ్రగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో చేపట్టిన మందుల నిల్వ కేంద్రం నిర్మాణ పనులను ఆర్‌ఎంఓ శ్రీధర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల నిల్వ కేంద్రంలో హైదరాబాద్ నుండి వచ్చిన మందులను నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. మందుల నిల్వ కేంద్రం నుండి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట, చెన్నూర్ లలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఆదిలాబాద్ జిల్లా నుండి మందులు సరఫరా జరిగేదని, ప్రజల సౌకర్యార్థం స్థానికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు టేకులపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**టేకులపల్లి సెప్టెంబరు 13 నవభూమి ప్రతినిధి :** మండలంలోని టేకులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు అనగా రెండవ శనివారం సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ హెచ్ దేవా తెలిపారు.

# మేడిపల్లి జీపీలో ఓటర్ లిస్ట్ జాబితా ప్రచురణ



**కాటారం,సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని మేడిపల్లి,బస్వాపూర్ గ్రామాలకు సంబంధించిన ఎనిమిది వార్డుల ఓటర్ల జాబితాను మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీసు బోర్డు పై గ్రామ కార్యదర్శి శాగంటి రాకేష్ శుక్రవారం ప్రచురించారు. మేడిపల్లి గ్రామ పంచాయతీ లోని ప్రజలు ఇట్టి ఓటర్ లిస్ట్ ను చెక్ చేసుకుని ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తేది. 14/09/2024 నుండి 21/09/2024 వరకు వ్రాత పూర్వకంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి గాని,గ్రామ బిఎల్ఓ కు అందజేయాలని కార్యదర్శి రాకేష్ తెలిపాడు. ఈ యొక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించు కోగలరని కోరారు. ఇట్టి ఓటర్ జాబితా 2024 పార్లమెంట్ ఎలక్షన్ జాబితా నుండి తీసుకున్నదని, పార్లమెంట్ ఎలక్షన్ తర్వాత కొత్తగా అప్లై చేసుకున్న వారిది ఇంకా అప్డేట్ కాలేదని,ఇట్టి జాబితాలో ఓటు హక్కు లేని వారు,18 సంవత్సరాలు నిండిన వారు మీ సేవా లో ధరకాస్తు చేసుకోవాలి అని తెలిపారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చే వరకు అప్లై చేసుకున్న వారి పేర్లు ఇట్టి ఓటర్ జాబితా లో చేర్చే అవకాశం ఎలక్షన్ కమిషన్ ఇవ్వచ్చుని,కనుక ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శాగంటి రాకేష్ కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య



**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న చెట్టు కింద సంగమేశ్వర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం మోమిన్ పేట మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు సంగమేశ్వర్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించేందుకు అవసరమైన డబ్బులు సహాయం చేస్తానని ఆయన కుటుంబానికి వరుస ఇచ్చారు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కార్యకర్తగా పనిచేస్తున్న సంగమేశ్వర ఎవరు ఆదుకోలేదని తాను స్వయంగా చదివించి ఆర్థిక సహాయం అందిస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి భూపతి రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అశ్వారావుపేటలో ఘనంగా హిందీ దివస్

**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 13 నవభూమి:** అశ్వారావుపేట స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోహిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ భాషగా హిందీ వెలుగొందుతుందని హిందీభాషపై పట్టు సాధిస్తే ఇతర రాష్ట్రాలలో రాణించగలరని, ప్రతి విద్యార్థి హిందీ భాషను అలవోకగా నేర్చుకోవచ్చునని అన్నారు. హిందీ ఉపాధ్యాయులు సాజీదా, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులందరూ హిందీ ప్రాముఖ్యతను తెలియచేసేవిధంగా నృత్యాలు అభినయించారు. తొలుత పాఠశాల ఆవరణలో నెలకొని ఉన్న సరస్వతి, మదర్ థెరీసా, జయశంకర్ విగ్రహాలకు పూల మాలలు వేసి అంజలి ఘటించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. జాతీయ సమైక్యతను చాటే విధంగా విద్యార్థినీ విద్యార్థులుచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్‌లో దొర్లిన తప్పొప్పులను సరిచేసుకోండి

## దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్ పిలుపు



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** తమ ఓటర్ లిస్టులో దొర్లిన తప్పుప్పులను, పేరు మార్పులను సరిచేసుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేనిగుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈమెరకు మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీలోని మాజీ గ్రామ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో వార్డు వైజ్ ఓటర్ లిస్ట్ డ్రాఫ్ టు పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి టీచర్లు ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని, మార్పుచేర్పులకు వారిని సంప్రదించి సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ కుమార్, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, బిఎల్ఓ రమేష్, మాజీ వార్డ్ మెంబర్ వెంకట్ నాయక్, ఓంకార్ నాయక్, రాంచందర్, వెంకట్ నాయక్, కిషన్, రాజు నాయక్, రవి నాయక్, మునియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల డ్రాఫ్ట్ ఎలక్ట్రోలర్ రోల్స్ పబ్లిష్



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 13( నవభూమి ):** భీమారం మండలం కేంద్రంలోని వివిధ గ్రామ పంచాయతీలలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల యొక్క డ్రాఫ్ట్ ఎలక్ట్రోలర్ రోల్స్ నో పబ్లిష్ చేయడం జరిగింది. ఈనెల 18వ తేదీ వరకు ఓటర్ లిస్టులో అభ్యంతరాలు స్వీకరించి తొలి జాబితాను తయారు చేయడం జరుగుతుంది అని ఎంపీడీవో, ఎంపీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో జిపి ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# దేవరంపల్లి మాజీ సర్పంచ్‌రా మచంద్రారెడ్డి కుమారుడైన డాక్టర్ వెంకట్ రామ్ రెడ్డి సతీమణి శ్రీమంతం వేడుకలు



**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** దేవరంపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి కుమారుడు డాక్టర్ వెంకట్రాంరెడ్డి సతీమణి శ్రీమంతం వేడుకలు మహాలింగాపురం సిఎంఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మోమిన్ పేట సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నాయకులు రామ్ చంద్రారెడ్డి ముత్యం రెడ్డి డాక్టర్ వెంకట్రామిరెడ్డి నవీన్ రెడ్డి తో పాటు ఇతర వైద్య సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని వధువు వరువులను ఆశీర్వదించారు

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

## పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ నియామకం పట్ల సర్వత్రా హర్షం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరు



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమని ఆ విషయం పీసీసీ అధ్యక్ష పదవి నియామకంతో మరోసారి బుజువయ్యిందని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచివ్యక్తి, సౌమ్యుడైన మహేష్ కుమార్ గౌడ్ ను పీసీసీ అధ్యక్షుడు గా నీయమించినందుకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పీసీసీ గా పనిచేసిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని కష్టాలు వచ్చినా నాయకుల మధ్య సఖ్యత కలిగించి పార్టీ ని అధికారం లోనికి తెచ్చారన్నారు. ఆ సమయంలో మహేష్ కుమార్ గౌడ్ అండగా ఉన్నారని తెలిపారు. అందరికీ సమన్యాయం చేస్తూ, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఆదివారం హైదారాబాద్ లో పీసీసీ అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి బాలానగర్ మండలం నుండి వాహనాలతో తరలివెళ్లనున్నట్లు కేఎస్ ఆర్ వెంకట్ రెడ్డి తెలిపారు.

# సామాజిక తనిఖీ, ఉపాధిహామీ పథకం గ్రామాలకు వరం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 13( నవభూమి ):** జైపూర్ మండలంలోని ఇందారం గ్రామ పంచాయతీలో ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ గ్రామ సభ నిర్వహించారు . ఇట్టి గ్రామ సభకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీపతి బాపు రావు హాజరై ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న ప్రతీ వేజ్ సీకర్ పనులకు హాజరై వంద రోజులు నిండే విధంగా పనులకు హాజరు కావాలని కోరారు. తద్వారా మెటీరియల్ కాంపౌండ్ క్రింద రోడ్లు, డ్రెయిన్ లు చేయుటకు గాను అవకాశం కలుగుతుంది. మరియు ఉపాధి హామీ పథకం అనేది గ్రామాలకు వరం లాంటిదని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి పథకాన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందుకోవాలని, తద్వారా వలసలు నివారించడం వీలు కలుగుతుందనీ చెప్పారు. ఇట్టి కార్యక్రమంనకు ఎంపీఓ మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీపతి బాపు రావు , ఏపీవో వెంకటేశ్వర్లు , డి ఆర్ పి గారు, పంచాయితి కార్యదర్శి ఏ.సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, మేట్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ, ఒక్కరి మృతి



**వాజేడు సెప్టెంబర్ 13 నవభూమి :-** ములుగు జిల్లా వాజేడు మండలం మండపాక 163 జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని, తోలెం పాపారావు (50 )అనే వ్యక్తి మృతి చెందాడు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమ్మిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. మండపాక గ్రామానికి చెందిన పాపారావు కాలినడకన మండపాక నుండి మహితాపురం వెళు తుండగా, ఈ దుర్ఘటన జరిగి ఉంటుందని మృతుడు సోదరుడు తోలం సమ్మయ్య ఫిర్యాదు మేరకు వాజేడు ఎస్సై ఆర్ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ





**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 13-** తిరుమలయపాలెం మండలం రాకాసి తండ గ్రామంలో ఇటివల కురిసిన బారి వర్షాల దాటికి సర్వం కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్న బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి దుప్పట్లు పంపిణీ చేసిన కందాల అనుచరుడు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, నాయకులు ఛామకూరి రాజు, రంగాపురం బాలకృష్ణ గౌడ్, సాగర్ రెడ్డి, బానోత్ మోహన్, మల్లయ్య మరియు నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 13 నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళలో లేనటువంటి పాలనను ఇప్పుడూ చూస్తున్నామని, గత పదేళ్ళలో మా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని విమర్శలు చేసిన మాటలతో సమాధానం చెప్తూ అభివృద్ధి చేశామే తప్ప ఇలా గుండా గిరి చేయలేదని, ఈ ఇందిరమ్మ రాజ్యంలో శాసన సభ్యులకే రక్షణ కరువైందని, సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అని, ముందు ముందు ఏం జరుగుతుందో అని రాష్ట్ర ప్రజలు భయపడుతున్నరని ఆయన తెలిపారు. ఆయన పార్టీ మారలేదని చెప్పిన అరికపూడి గాంధీ ఇంటి మీద బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తానని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలలో తప్పేముందని, పార్టీ మారలేదని ఆయనే అన్నారు కదా మరి ప్రతి పక్ష హొదాలో పదవి అనుభవించే ఆరికపూడి గాంధీ ఇంటి మీద మరి ప్రతిపక్ష బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. అలాగే ఒక ఎమ్మెల్యే ను ఇంటి నుండి బయటకి రాకుండా అరెస్ట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అలాగే హరీష్ రావు ని అరెస్ట్ చేసి గాయపరచడం మాత్రమే కాకుండ శుక్రవారం ఉదయం హాస్పటల్ కి వెళ్తుంటే వెళ్ళనీయకుండ హరీష్ రావు ని హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని, ఇటువంటి చర్యలకు పాల్పడడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని తెలియజేసిన అశ్వారావుపేట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి.

# నేడు మామునూరు సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు

**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 13 :** మండల పరిధిలోని మామునూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులలో భాగంగా నేడు శనివారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగ నున్నదని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మామునూరు,రాజులదేవర పాడు,బుచ్చిరెడ్డిపాలెం, చొప్పకట్లపాలెం,బనిగండ్ల పాడు గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని మామునూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. కావున గృహ విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయాన్ని గమనించి తమ అవసరాలను పూర్తిచేసుకోవాలి అన్నారు.